ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 09 జూన్, 2024 | పేజీలు : 3

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



ప్రజాపక్షం/యాదాద్రి : ఈనెల 9న నిర్వహించే గ్రూప్1 పరీక్ష దృష్ట్యా జిల్లా కేంద్రంలోని జాగృతి డిగ్రీ కాలేజ్, మదర్ థెరిసా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సందర్శించారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని సిబ్బందికి సూచించారు. వసతులను, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.





# రాజీనే రాజమార్గం

## – సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా,శాంతియుత వాతావరణంలో రాజీ చేసుకోవడం ద్వారా ఇరువర్గాలకు విజయం దక్కుతుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు.శనివారం స్థానిక న్యాయస్థానాలలో జరిగిన మెగా లోక్‌ఆదాలత్‌లో న్యాయవాదులు, కక్షిదారులు,పోలీస్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆస్తి వివిదాల మూలంగా ప్రజలు క్రిమినల్ కేసులలో ఇరుక్కుంటున్నారని తద్వరా భవిష్యత్తు అంధకారమయం చేసుకుంటున్నారని అన్నారు. వివాదరహితమైన మంచి సమాజాన్ని రూపొందించాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందన్నారు.జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్ మాట్లాడుతూ న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న కేసులు రాజీ కాకపోవడానికి ఇగోతో కూడిన పంతాలు,పట్టింపులే కారణమన్నారు. కేసులలో ఇరుక్కొని కోర్టుల చుట్టూ తిరగడం,జైలు జీవితం గడపడం వలన తమ పిల్లల బంగారు భవిష్యత్తు నాశన మవు తుందనే విషయాన్ని పౌరులు గ్రహించి జాగరూకతతో మెలగాలన్నారు.పిల్లలు కొరకు ఆస్తిని సంపాదించాలనే ఆశయం కేసుల పాలవ్వడం వలన అది బుగ్గిపాలు కావడమే కాకుండా వారి బంగారు భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందన్నారు.పౌరులంతా క్షణికావేశాన్ని తగ్గించుకుని ఒక సమస్యను సానకూల ధృక్పథంతో ఆలోచించి సామరస్య పూర్వకంగా పరిష్కరించుకుని సంతోషంగా జీవించాలన్నారు.కాగా లోక్‌ఆదాలత్‌లో 506 క్రిమినల్ కేసులు,08 సివిల్ కేసులలో కక్షిదారులు రాజీపడగా వాటిని కొట్టిస్తూ న్యాయమూర్తులు తీర్పులు వెలువరించారు. వివిధ కేసులలో కక్షిదారులు రూ.3.36,500లను జరిమానా రూపంలో న్యాయస్థానాలకు చెల్లించగా ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమచేయాలంటూ న్యాయమూర్తులు ఆదేశాలు జారీచేశారు.రోడ్డు ప్రమాద భీమా కేసులలో 85లక్షలు తరువాయి 2లో

# కాంగ్రెస్‌కు పూర్వ వైభవం చూడబోతున్నాం

## ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీ మెజారిటీతో గెలిపిస్తున్నారు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే అమలు చేస్తున్న పథకాలకు విశ్వసించి ప్రజలు బ్రహ్మరథం పట్టి పోటీలో నిలిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తున్నారని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్ అన్నారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించినందుకు పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచాలు కాల్చి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడం కోసం ముఖ్య నాయకులు నుంచి మొదలు కొని కార్యకర్తల వరకు సంకల్పం పూని విశేషంగా కృషి చేయాలని ఆయన కోరారు. గత 40 ఏళ్ల చరిత్రను కాంగ్రెస్ పార్టీ తిరగరాసి మువ్వన్నెల జెండాను భువనగిరి ఖిల్లాపై ఎగురవేసి సత్తా చాటిందని పునరుద్ఘాటించారు. ఎంపీ స్థానంలో చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలిపించి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని చూడబోతున్నామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల

## మహిళలకు సున్నా వడ్డీకే రుణాలివ్వాలి



ప్రజాపక్షం/బొమ్మలరామరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు కల్పించి మహిళ అభ్యున్నతికి కృషి చేయాలని తెలంగాణ మహిళా సమైక్య మండలి జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత అన్నారు. మండల కేంద్రంలో శనివారం తెలంగాణ మహిళా సమాఖ్య మండలి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేసి ఇండ్లు కట్టించాలని రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు కల్పించాలని, మహిళల రక్షణకు కొత్త చట్టం ఏర్పాటు చేసి మహిళలకు భద్రత కల్పించాలని కేంద్ర

## గ్రూప్–1 పరీక్షకు పటిష్ట బందోబస్తు

* జిల్లా వ్యాప్తంగా 47 సెంటర్లలో పరీక్ష రాయనున్న 16899 మంది అభ్యర్థులు



ప్రజాపక్షం/నల్లగొండః తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) నిర్వహిస్తున్న గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్‌పి చందనా దీప్తి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 47 సెంటర్లలో మొత్తం 16899 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేందం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు,

## రామోజీరావు మృతికి సిపిఐ జిల్లా సమితి సంతాపం

ప్రజాపక్షం/యాదాద్రి : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత రామోజీ రావు అనారోగ్యంతో శనివారం తుది శ్వాస విడిచారు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ సంతాపాన్ని ప్రకటిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ రామోజీరావు తెలుగు భాష సంస్కృతికి అభ్యున్నతికి ఈనాడు దినపత్రిక ద్వారా పెద్దపీట వేశారని గుర్తు చేశారు. సహజ పదకోశాలతో అన్యాయానికి గురవుతున్న అనేకమంది ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పత్రిక ద్వారా అవిరాల కృషి చేశారని అన్నారు.

## పూర్వ విద్యార్థుల అపురూప సమ్మేళనం



**ప్రజాపక్షం/వేములపల్లి :** వేములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 2004 పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపురూపంగా జరిగింది. 20 సంవత్సరాల క్రితం పాఠశాలలో విద్యార్థి దశలో జరిగిన అనుభూతులను ఒకరికి ఒకరు పంచుకొని మురిసిపోయారు. చదువుకునే రోజుల్లో చేసిన అల్లర్లు నేర్చుకున్న పాఠాలు అనుభవిస్తున్న గుణపాటాలను గురించి నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకొని వారిని సన్మాన సత్కారాలతో గౌరవించారు. ఈ సందర్భంగా బోధించిన ఉపాధ్యాయులు ఆనాటి ప్రధానోపాధ్యాయులు మురాహరి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆనాడే కలలుగన్న పరిస్థితులు అనుకూలించక అందరూ ఉద్యోగాలు చేయాలని రూలేమీ లేదని ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో స్థిరపడి సామాజికంగా పదిమందికి సహాయపడుతూ కుటుంబ బాధ్యతలలో మెరుగైన జీవనాన్ని అందిస్తూ నలుగురికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్వాయి సుధాకర్, పందిరి రవి, జావేద్, పుట్టల రవి, చక్రవర్తి, రమాదేవి, సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నకు శుభాకాంక్షలు : గడ్డం ప్రసాద్



**ప్రజాపక్షం/గుండాల :** ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించిన నేపథ్యంలో శనివారం నూతనంగా ఎంఎల్సిగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నపై నమ్మకం ఉంచి ఓటు వేసి పట్టభద్రులందరికి ధన్యవాదాలు తెలిపారు.

## రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు



**ప్రజాపక్షం / మాడుగులపల్లి :** ఈనాడు సంస్థల అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు మరణం పత్రికా,మీడియా రంగానికి తీరని లోటు అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నల్గొండ పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండిజానిమీయా శనివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జర్నలిజానికి పారిశ్రామిక రంగానికి సంబంధించిన ఘనత ఆయనకే దక్కుతుందని పత్రికా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదన్నారు. ఈనాడు సంస్థలలో దేశవ్యాప్తంగా పత్రికా రంగాలలో ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ప్రపంచవ్యాప్తంగా పత్రిక రంగంలో కాకుండా వ్యాపార రంగంలో కూడా విలువలతో కూడిన సేవలు అందించారని కొనియాడారు. తెలుగుజాతికి జర్నలిజంలో ఒక శిఖరం నేలకొరిగిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# జూన్‌మాస ఖాళీలను పదోన్నతుల్లో చూపాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** విద్యాశాఖ ఉన్నతాధికారులు విడుదల చేసిన ఉపాధ్యాయ పదోన్నతుల్లో జూన్ మాసంలో ఏర్పడే ఖాళీలను కూడా చూపి పదోన్నతులు కల్పించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ కోరారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చాలా సంవత్సరాల తరువాత విద్యాశాఖలో పదోన్నతులు కల్పిస్తున్నారని పెద్ద మొత్తంలో పదోన్నతులు కల్పిస్తే ఎక్కువ మందికి అవకాశాలు వస్తాయని చెప్పారు. జూన్ నెలలో పదోన్నతులు ఇస్తున్నందున ఈనెలలో ఏర్పడే ఖాళీలను పదోన్నతుల్లో ఎందుకు విద్యాశాఖ అధికారులు చూపించరని ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా ఒక్క జూన్ నెలలో 2 నుంచి 3వేల ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంటుందని, ఆయా ఖాళీలను ప్రస్తుత పదోన్నతులతో భర్తీ చేయాలన్నారు. లేనిపక్షంలో ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. సమావేశంలో బంజారా ఉపాధ్యాయ సంఘం నాయకులు మక్లానాయక్, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం / మాడుగుల పల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య , అనుభవం కలిగిన క్వాలిఫైడ్ టీచర్స్ చే బోధన జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని మండలం లోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల నోడల్ అధికారిని వెంకటమ్మ అన్నారు. బడీబాట కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి, దాచారం, కుక్కడం కొత్త గూడెం గ్రామాలలోని ఇండ్లను సందర్శించి ప్రయివేట్ పాఠశాలలు వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు నినాదం తో విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల విద్య ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫామ్,పౌష్టికరమైన మధ్యాహ్న భోజనం, కంప్యూటర్ విద్య, వ్యాయమ విద్య అందజేయడం జరుగుతుందని మండలం లోని విద్యార్థులంతా ఆయా గ్రామాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించి విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాడుగులపల్లి ఉపాధ్యాయులు శ్రీలత, నాగేశ్వరరావు, వెంకట్రాములు,ఇషారపు వినోద, కొండకింది శ్రీనివాస్ రెడ్డి , అఫ్జల్ షరీఫ్, సైదులు, గుండా శ్రీను , చిలుముల శ్రీనివాస్ రెడ్డి,ఇఫ్తేకర్ అలీ, పావని, నన్నూరు వెంకట్ రెడ్డి, జుబేధా బేగం, అలుగుబెల్లి వేంకటరెడ్డి, నాగేంద్రమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కృషితో నాస్తి దుర్భిక్ష నానుడికి నిలువెత్తు ఆదర్శం రామోజీరావు

**ప్రజాపక్షం/కోదాడ :** కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడికి నిలువెత్తు ఆదర్శం రామోజీరావు అని అఖిలపక్ష నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఈనాడు కుటుంబం ఆధ్వర్యంలో అనారోగ్యంతో నింగికి ఎగిసిన అక్షర కిరణం రామోజీ రావు సంతాప సభలో వారు మాట్లాడారు. ఓ సామాన్య కుటుంబం నుంచి అక్షరమే ఆయుధంగా తీసుకుని ఖండాంతరాలకు , ఉభయ రాష్ట్రాలకు కీర్తిని చాటిన అక్షర యోధుడు రామోజీరావు అన్నారు. ఈనాడు దినపత్రికతో పాఠకుల మదిలో నాడు ఈనాడు ఏనాడైనా రామోజీరావు చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కృషిని స్మరించారు. జర్నలిజానికే పరిమితం కాకుండా సినీ,పారిశ్రామిక రంగాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసి సంస్థలను నెలకొల్పి వేలాది మందికి జీవనోపాధి కల్పించిన కల్పతరువు రామోజీ అన్నారు. ఆయన మృతి యావత్ భారతదేశానికి తీరనిలోటన్నారు. తనదైన శైలిలో సినీ, పత్రిక,వ్యాపారం, వాణిజ్య రంగాల్లో ప్రత్యేక మార్కును సంపాదించుకున్న అపర మేధావి రామోజీ రావు అని కొనియాడారు.రామోజీరావు మృతితో పత్రికా రంగం మూగబోయిందన్నారు. ఈ సందర్భంగా రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిహెచ్ లక్ష్మీ నారాయణరెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీలరమేష్, యెర్నేని వెంకటరత్నంబాబు, ముత్తినేని సైదేశ్వరరావు, కనగాల వెంకటరామయ్య, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, మేకల శ్రీనివాసరావు, వంగవీటి రామారావు, నాదెండ్ల బాలకృష్ణ, రావెళ్ల సీతారామయ్య, బొల్లు రాంబాబు, కొల్లు వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,వంగవీటి శ్రీనివాసరావు, గద్దె రఘు, ఈదుల కృష్ణయ్య, తోట శ్రీను, కౌన్సిలర్ గంధం గిరి,హరిబాబు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం



**ప్రజాపక్షం/కోదాడ :** సుదీర్ఘకాలంగా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులకు రాజీ మార్గమే రాజమార్గమని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్ అన్నారు.శనివారం స్థానిక కోర్టులో నిర్వహించిన లోక్ ఆదాలత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజీపడతగిన కేసుల్లో కక్షిదారులు రాజీపడటం వలన వారి సమయం, ధనం ఆదా అవుతాయన్నారు.రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వలన గ్రామాలలో శాంతిభద్రతలు మెరుగు పడతాయన్నారు.ఈ సందర్భంగా కోర్టులలో ఉన్న 3847 కేసులను లోక్ ఆదాలత్‌లో పరిష్కారం చేశారు. రూ.16,87,920ల జరిమానాలు విధించారు. కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి సిహెచ్ సత్యనారాయణ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కె మూర్తి,ప్రధానకార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, లోక్ఆదాలత్ సభ్యులు తాటి మురళి,నాళం రాజన్న, అర్వపల్లి పవన్, ఆవుల మల్లిఖార్జున్‌రావు,సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావ్,పాలేటి నాగేశ్వరరావు,ఈదుల కృష్ణయ్య, రంజాన్‌పాషా, దావీద్, ఉయ్యాల నరసయ్య,మందా వెంకటేశ్వర్లు,బెల్లంకొండ గోవర్ధన్,నాగులపాషా, కంచర్ల శరత్ పాల్గొన్నారు.

## సేవాసాద్ బుడియా బాపు మఠం ట్రస్ట్ ఫోర్జరీ కేసు నమోదు



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** తిరుమలగిరి సాగర్ మండలం రగుంట్ల గ్రామంలోని సేవాసాద్ బుడియా బాపు మఠం ట్రస్ట్ ను ఆంగోతు లచ్చిరామ్ నాయక్ ఆశయా సాధనలో భాగంగా ఏర్పాటు చేశారు. ట్రస్ట్ కోశాధికారిగా ఉన్న భగవాన్ నాయక్ ట్రస్ట్‌కి సంబంధించిన 120 గుంటలు, సర్వే నెం 472 గల భూమి ని దివంగత లచ్చిరామ్ నాయక్ భగవాన్ నాయక్ కి రాసిచ్చినట్టు ఆయన సంతకంను ఫోర్జరీ చేసి భూమిలాకున్నే ప్రయత్నం చేశారు.ఈ విషయం గ్రహించిన ట్రస్ట్ కమిటి సభ్యులు అంగోత్ బాలాజీ నాయక్, అంగోత్ బలరాం నాయక్‌లు కలిసి భగవాన్ నాయక్ పై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫోర్జరీ కేసులో భాగంగా సంతకాన్ని ఫోరెన్సిక్ ల్యాబరేటరీ ద్వారా దివంగత లచ్చిరామ్ నాయక్ సంతకం ఫోర్జరీ చేసినట్టు నిర్దారణ కావడంతో భగవాన్ నాయక్ పై409, 418, 467, 468, 474, 193 ఐపిసి, 156(3) సిఆర్పిసి సెక్షన్ల కింద సంతకం ఫోర్జరీ కేసు నమోదు చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## ఓడినా ప్రజల పక్షానే పోరాడుతా



**ప్రజాపక్షం/నల్లగొండ :** పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో సాంకేతికంగా తాను ఎంఎల్‌సిగా ఓడిపోయినా కానీ నైతిక విజయం నాదేనని బిఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఓడిపోయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, అయినా పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తాను గట్టిగా పోటీనిచ్చానన్నారు. తాను శాసనమండలి చట్ట సభల్లో అడుగు పెట్టలేకపోతున్న కానీ జన సభలో ప్రజల తరుపున ప్రభుత్వంతో పోరాటం చేస్తానన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు, పట్టభద్రులు సైతం తానే గెలవాలని కోరుకున్నారన్నారు. జేడీ లక్ష్మి నారాయణ లాంటి వారు కూడా తనకు మద్దతు తెలిపారని గుర్తు చేశారు. ఎన్నికల కౌంటింగ్‌లో మూడు లక్షల ముప్పై ఆరు వేల ఓట్లలో తనకు లక్షా ముప్పై ఐదు వేల ఓట్లు వేశారని, ఓట్లు వేసినవారి కోసం, ప్రజల కోసం ఊపిరి ఉన్నంత కాలం ప్రజాక్షేత్రంలోనే పోరాడుతానన్నారు. ఆయన వెంట నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను ప్రభుత్వం నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని వివిఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూళ్లా చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. అధిక ఫీజులను నియంత్రించడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు విక్రయిస్తున్న పాఠశాలలపై తనిఖీలు చేయాలన్నారు. జూన్ 12న విద్యాసంస్థలు ప్రారంభమవుతున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాణోతు వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్, సుమన్, వినయ్, తన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్–1 పరీక్షకు పటిష్ట బందోబస్తు

(మొదటిపేజీ తరువాయి)

ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా సూచించారు.

## కాంగ్రెస్‌కు పూర్వ వైభవం చూడబోతున్నాం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలలో వార్ వన్ సైడ్ అనే విధంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీటీసీలు జడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్స్ సింగిల్ విండో చైర్మన్‌లని నీటి సంఘాలని ఇతర అన్ని స్థానిక సంస్థల సంబంధించినటువంటి ఎలాంటి ఏదైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించుకొని ప్రభంజనాన్ని సృష్టిస్తామని అన్నారు. ప్రతిపక్ష పార్టీలైన బిజెపి బిఆర్ఎస్ తోడేళ్ల లాగా ఓటేసుకునే నైతిక బాధ్యత లేని పార్టీలని ఎద్దేవా చేశారు. ఇంకొక 20 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగిస్తూనే ఉంటుందని ఏ పార్టీలు ఎన్ని పొత్తులైనా ఎన్ని ఏకమైనా కాంగ్రెస్ పార్టీని ఏమి చేయలేరని తోడేళ్ల అవినీతి రాజకీయము అంతమైపోయేది ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్, మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, యూత్ టౌన్ అధ్యక్షుడు సీత సుధాకర్, గునిగంటి వెంకటేశం, వంగూరి పాండు, రుద్ర చంద్రప్రకాష్,పెంట నవీన్,కీర్తి సంజు సయ్యద్ ఎజాస్, బిట్ల గణేష్, పెద్దల శ్రీనివాస్, మందుల యాదగిరి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి జనారెడ్డిని కలిసిన ఉపేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/ఆలేరు :** మాజీ మంత్రివర్యులు కుందురు జానారెడ్డిని ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇద్దరు కుమారులు ఒకరు ఎమ్మెల్యేగా మరొకరు ఎంపీగా గెలవడం సంతోషకరమన్నారు.

## రాజీ పడితేనే ఇరు వర్గాలకు న్యాయం

**ప్రజాపక్షం/ రామన్నపేట :** రాజీమార్గమే రాజమార్గమని కేసులు రాజీ కుదుర్చుకోని పరిష్కరించుకోవడం ద్వారా ఇద్దరికి న్యాయం జరుగుతుందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ప్రదీప్, చందనలు అన్నారు. మండల లీగల్ సర్వీస్ అథారిటి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మెగా లోక్అదాలత్ సందర్భంగా నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద నేరస్థులకు మండల లీగల్ సర్వీసెస్ అథారిటి ఆధ్వర్యంలో ఉచిత సేవ నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు, క్లైంట్లు, ప్రజలు, పోలీసు యంత్రాంగం, అంతా కూడా సహకరించి కేసులను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏజీపీ ఉయ్యాల హనుమంతు, జినకుల ప్రభాకర్, పీపీ ఖాజావలి, న్యాయవాదులు పాల్వం జగతయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, దినేష్, సుక్క శ్రవణ్‌కుమార్, నోముల స్వామి, డి.సత్తయ్య, రమేష్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు, సూపరింటెండెంట్‌లు గంగాభవాని, శివరాజ్, సాయి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శేఖర్ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చనబోయిన శేఖర్ మృతి బాధాకరం అని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన శేఖర్ పార్థివ దేహానికి శనివారం మండల పిఏసిఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్‌రెడ్డి, ముత్యాల సర్వయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్‌యాదవ్, మధు నాయక్, శంకర్‌నాయక్, భాజపా మండల అధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్, నక్క వెంకటేశ్వర్లు యాదవ్, తారయ్య, నిర్మల్ , జితేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రామోజీరావు మృతికి సిపిఐ సంతాపం

**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలుగు పత్రిక దిగ్గజం అక్షర యోధుడు రామోజీరావు మృతి తెలుగు పత్రిక రంగానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. రామోజీరావు ఈ తెలుగు నేలపై అనేక సమస్యల మీద సమాజాన్ని కదిలించేటువంటి వ్యక్తుల్లో ప్రముఖుడని వారు ప్రజా ఉద్యమాల పక్షంగా సారా వ్యతిరేక ఉద్యమాలకు ఎనలేని సహకారం అందించినటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఆయన మృతి పట్ల సిపిఐ జిల్లా సమితి పక్షాన ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.

## వీధి స్తంబాలకు ధీపాల ఏర్పాటు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండల పరిధిలోని బూరుగడ్డ మాచరం గ్రామంలోని డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు వీధి దీపాలు లేకపోవడంతో 30 కుటుంబాలకు చెందిన ప్రజలు చీకటితో నివాసంలో ఉంటూ విషకీటకాలతో భయాందోళనకు గురవుతున్నారు. దీంతో శనివారం బూరుగడ్డ గ్రామ పూలే అంబేద్కర్ యూత్ సభ్యులు డబుల్‌బెడ్‌రూం కాలనీలో వీధి స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో పొదిల నాగరాజు, మేరిగ మట్టపల్లి, కందుకూరి నరసింహా,జొన్నలగడ్డ నాగరాజు పాల్గొన్నారు.



## రాజీనే రాజమార్గం

(మొదటిపేజీ తరువాయి)

మరణించిన వారి వారసులకు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించగా మరణించిన వారి వారసులకు అనుకూలంగా న్యాయమూర్తులు లోక్ఆదాలత్ అవార్డులను అందచేశారు. భూసేకరణ నష్టపరిహారం బాపతు రూ.50వేలు భూమి యజమానికి చెల్లించడానికి అధికారులు అంగీకరించడంతో బాధితుడికి అనుకూలంగా లోక్ఆదాలత్ అవార్డును న్యాయ మూర్తులు జారీ చేశారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య లోక్ ఆదాలత్ సభ్యులు ఎం.ఎస్ రాఘవరావు, చనగాని మహేష్,సుంకరి క్రాంతికుమార్,చక్రాల వెంకటేశ్వర్లు,చనగాని యాదగిరి,కొట్టు సురేష్,న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, తెప్పని శ్రీలక్ష్మి ,రామలక్ష్మారెడ్డి,కమతం నాగార్జున,రమణారెడ్డి,సైదాహుస్సేన్, పాషా,శ్రీనునాయక్, వెంకటరెడ్డి, వట్టికూటి అంజయ్య, మహేష్‌నాయక్,ఎస్ఐ ముత్తయ్య, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది శ్యాంకుమార్, సుశీల,పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహిళలకు సున్నా వడ్డీకే రుణాలివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు వడ్లకొండ భారతమ్మ, ఇండ్ల జ్యోతి, నిమ్మల అరుణ, మౌనిక, నాగమణి ,లావణ్య, సంధ్యారాణి ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపును హర్షిస్తూ సంబురాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును హర్షిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు తీన్మార్ మల్లన్నను చట్టసభకు పంపడం హర్షణీయం అన్నారు. నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ఆయన ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, పోలేబోయిన నర్సయ్య యాదవ్, దోరేపల్లి రమేష్, ఈశ్వర్, ఫరీద్, సోమేశ్వర్ రావు,ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో భోదన

**ప్రజాపక్షం/మోతె :** ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అన్నారు. శనివారం ప్రొపెసర్ జయశంకర్ సార్ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దారమల్ల కోటేశ్వర్ రావు, బి శ్రీనివాసచారి, సిహెచ్ ఉషారాణి, నర్సయ్య, గ్రామపెద్దలు, విద్యార్థిని విద్యార్థులు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ భర్త మృతి

**ప్రజాపక్షం/చింతలపాలెం :** ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని పీక్లానాయక్ తండా మాజీ సర్పంచ్ అజ్మీరా బుజ్జి భర్త వెంకటేశ్వర్లు మృతిచెందాడు.శనివారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెర్వు నుండి జోగికుంట మార్గమధ్యలో ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తున్న క్రమంలో శుక్రవారం రాత్రి సమయంలో గేదెలను బైక్ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందని దీంతో తలకు బలమైన కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు.వెంకటేశ్వర్లు మృతితో పీక్లానాయక్ తండా ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు.

## సిపిఐ నాయకుడు ముత్తయ్యకు నివాళులు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలకేంద్రంలో సిపిఐ సీనియర్ నాయకులు చుక్క ముత్తయ్య దశదినకర్మకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య హాజరై నివాళులు అర్పించారు. పార్టీ తరపున రూ.10 వేల ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి చేడే బిక్షం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, రైతు సంఘం నాయకులు చెడిపల్లి రవీందర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.